[కథ]

చిట్టితండ్రి

(శ్రీమతి కొమ్మూరి పద్మావతీదేవి)

విశ్వనాథం గారికి యాభైదాటాయి. భార్య కమలమ్మకి నలభైఅయిదు. చాలా స్థితిమంతులు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. పెద్ద మ్మాయి పేరు సుశీల. 16 దాటింది. అంతే అందమయింది కాకపోయినా చూడడానికి ముద్దుగా ఉంటుంది. చిన్నమ్మాయి పేరు పంకజం. మంచిపసిమి. 10 ఏళ్లు. అక్క కంటె భాగవతి. అందమయింది. అతిగూట కాకి. గ్లాకీఅయింది. చదువులో సంగీతంలో అక్కను మించింది. ఆసంవత్సరమే స్కూల్ ఫైనల్ ప్యాసయారిద్దరూ విశ్వనాథంగారికి పిల్లల్ని బాగా చదివించాలని పట్టు. కమలమ్మకి ఇప్పటిపద్ధతులూ చదువులూ గిట్టవు. మంచి అనువైన సంబంధాలు చూసి, ఇద్దరికీ ఒకేసారి పెండ్లిచేయాలని పట్టు. చెవినిపడకుండా భార్యాభర్తలిద్దరూ ఈ విషయంలో వాదించుకుంటూ ఉండేవారు.

"ఏనిమిషాన ఏంవస్తుందోనండీ! మనం చూశామా" అని కంటతడిపెట్టేది కమలమ్మ. ఒకరోజున కోర్టుకి వెళుతూ, "పరీక్షలే పిల్లల్ని అడిగి, వాళ్ల ఇష్టప్రకారం చేద్దాం" అన్నారు విశ్వనాథంగారు.

ఆసాయంత్రం భర్త కోర్టునించి రాగానే ఫలహారం ఇస్తూ "ఏమండీ! మీకీ, సుశీలని అడిగానుగదా...చదువు ఇష్టంలేదన్నది. పెండ్లి ఇష్టమున్నమాటేగామరి?"

"పంకజం ఏమంది?"

"దానిమొహం, దానికేం తెలుసు? మధ్య వడ్డుగా వచ్చి — నాకుమాత్రం పెళ్లీ గిళ్లీ అద్దమ్మాయి అంది"

"పెళ్రిపెళ్లి" అన్నారు నవ్వుతూ విశ్వనాథంగారు.

ఆరోజున ఆదివారం. సుశీలకి జడువేసి - "మంచి చీర కట్టుకు రామ్మా చూడడానికి ఎవరో వస్తారుట" అన్నది కమలమ్మ చెంపలుదువ్వుతూ. తల్లిమాటలు విని, సిగ్గుతో సుశీల ముందు నడిచింది. పక్కనేఉన్న పంకజం ఫక్కున నవ్వి "ఎవరే" అంటూ జడరిబ్బను లాగింది. "అబ్బ! పొడూ" అంటూ సుశీల మేడ మెట్లు ఎక్కింది. అక్కయ్య వెంటనే పంకజంకూడా విసురుగా విరగబడి నవ్వుతూ పరుగెత్తింది పైకి.

ఇంతలో విశ్వనాథంగారు తొందరగా వచ్చి "వాళ్లంతా వస్తున్నారు" అన్నారు.

కమలమ్మ కొంగుసవరించుకుంటూ ముందు హాల్లోకి వెళ్లింది. పెళ్లికొడుకూ, అతని తల్లీ, తండ్రీ హాల్లోఅడుగుపెట్టారు.

"రండి, కూచోండి" అంటూ దంపతులు ముందున్న సోఫాలు చూపారు. అంతా కూచున్నారు. పంకజం మల్లెదండ తల్లో ముడుచుకుంటూ "మారదేశమే రూపే వాలా ఆయా ఆయా ఆఆ" అని పాడుతూ వచ్చి అందర్నీ చూసి తెల్లబోయి ఒక అడుగు వెనక్కి వేసింది. అంతా అటువైపు చూశారు. "పంకజం" అక్కయ్యని పిలుచుకురామ్మా అంది తల్లి. కళ్లు కిందికి వాల్చి సిగ్గుతో లోపలికి పరుగెత్తిందిపంకజం.

సుశీలపెండ్లి ఆనెలలోనే అతివైభవంగా జరిగింది. పెండ్లిలో బావగారిని పంకజం ముప్పతిప్పలూ పెట్టింది. సుశీల లోలోపల నవ్వుకుంది. మామగారు కోరగా, అల్లుడు 'లా' చదవడానికని అత్తవారింటికి వచ్చాడు. పంకజంకూడా ఇంటరు చదవడానికి కాలేజీకి బావగారితో ఆరోజునే కారు ఎక్కింది. "బావా! అక్కయ్యకూడా లోటు నువ్వుతీర్చావు" అంది. ఆసాయంత్రం తెల్లన్నిసుల్లో బావగారిని ఓకించింది పంకజం. ఆటఅయాక అంతా ఇంట్లోకి వచ్చారు. "బావా అలా కూచో. చాల అలిసిపోయావు పాపం" అంటూ పంకజం ఒక్కపరుగున లోపలికి వెళ్లి వచ్చింది. నవ్వుతూ "బావా" ఇదేమిటి చెప్పు అంది.

"రుమాల"

"ఊఁహూఁ"

"పువ్వులు"

"అబ్బె"

"ఏమిటిసుశీ?"

"అక్కయ్యా! బావకళ్లు యయ్యావే" నోటిదగ్గిరపెడతాను, తినెయ్యాలిబావా"

"చప్పాను భారం అయితే"

"యయ్యావే అక్కయా" సుశీల నవ్వుతూ కళ్లుగూశింది "ఊఁఊఁరుతెరూ, ఉఁ" అంటూ అరంజూరా పండు నోట్లో పెట్టింది. కిలకిల అక్కచెల్లెళ్లిద్దరూ నవ్వారు. పంకజాన్ని తల్లి లోపలికి పిలిచింది.

ఆరాత్రి అన్నాల దగ్గిర అంతాకూచున్నాక చేత్తో మల్లెదండతో వచ్చింది పంకజం.

"ఇవాళ బావగారు చాలబాగా ఓడిపోయారు గనుక ఈబహుమానం ఇస్తున్నా; అంటూ ఆ మల్లెదండ బావమెళ్లో వేసి అల్లరిగానవ్వింది పంకజం. అంతా నవ్వారు. ఛెదరినజట్టు సరిచేసుకుంటూ దండ తీయబోయాడు రమణరావు.

"వీల్లేదు బావా; అలానే తినాలి"

"పోనీ ఉంచుకోపోయి. మరదలుముచ్చటగా బహూకరించింది" అన్నారు విశ్వనాథంగారు.

ఈవిధంగా మరదలు బావగారిని ముప్పతిప్పలూ పెట్టేరోజు చెరువులనీళ్లూతాగిస్తూఉంటుంది. ఇంట్లో అందరూ ఆనందిస్తూ ఉంటారు. తమలపాకులబీడా బజారులో కొన్నదయినాసరే విప్పి మాడందే నోట్లో పెట్టుకోడు రమణారావు. ఒకసారి మరదలు కట్టి ఇచ్చిన బీడా కళ్లనీళ్ల పర్యంతమూ తెచ్చింది, పచ్చిమిరపముక్కలతో సహా. కారులో కాలేజీకి వెళుతూ బావగారితో అనేక విషయాలు చర్చించి ప్రశ్నిస్తుంది పంకజం.

పంకజం ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా తలతిప్పుతూ ఉంటాడు రమణరావు.

"బావా! నేనూ 'లా' చదువుతాను. నీకిష్టమేనా?"

"నీఇష్టం"

"చెప్పు బావా! మరి"

"ఆడవాళ్లకి అంతే చదువులు అవసరం"

"అంటే ఎంత చదవాలి?"

"ఏదోసుమా"

"పోనీగాని, నేమాత్రం అక్కయ్యలాగా పెళ్లిచేసుకుని ముసిలిముండలాగా కూచో నయ్యోయ్ బావా!"

పంకజం పట్టరాక్రోధాలు సుశీలకి సీమంతమూ ఆరోజున. బంధువులతో ఇల్లంతా నిండిఉంది. కనకాంబరం కాశ్మీర నిల్కు చీరకట్టుకుని సుశీల సిగ్గుతో కుర్చీలో కూచుంది. పంకజానికి బావగారు ఇచ్చిన జుంకీలు పెట్టుకుని పంకజం అతిసంతోషంగా అటూఇటూ తిరుగుతూ చేరంటాంబ్రకు పసుపుకుంకుమలూ అందిస్తూంది. పెద్దల ఆశీర్వాదంపొంది సుశీల బడలికగా కుర్చీలోంచి లేచింది. "అక్కయ్యా; నీచేతినిండా గాజులు ఎంతో బాగున్నాయి. బావకి చూపిద్దాం రా" అంటూ సుశీలని పైకిపిలుచుకువెళ్లింది పంకజం.

"బావా! నీకూ గాజులు తొడిగిస్తే నా సరదా తీరేది" అన్నది పంకజం నవ్వుతూ.

సుశీల చేతిగాలుచూస్తూ "ఎక్కువ ఆయాసపడలేదుగదా" అన్నాడు రమణరావు.

"బావా! అమ్మాయికావాలా; అబ్బాయి కావాలా? అంది. రమణరావు సుశీల పక్క చూశాడు నవ్వుతూ.

"నే చెప్పనా; నీకేమో అబ్బాయి, అక్కయ్యకి అమ్మాయి. అవునా." అంతా నవ్వారు.

"పంకజం! అక్కయ్యకి అన్నం ఇక్కడికే తీసుకురా. కిందికి రాలేదు.

"అక్కయ్య వంకన అయ్యగారికి కూడానా! అంటూ కిందికి వెళ్లింది పంకజం.

ఒకరోజున సుశీల బాలచంద్రుడులాంటి బంగారుకొడుని కన్నది. పసివాణ్ణిచూసి అంతా మురిసిపోయారు. "బావా: చిన్న చేతులు. జొన్నుగా బొమ్మలా ఉన్నాడు చూడు" అంటూ బావకి పిల్లవాణ్ణి చూపింది పంకజం. పసివాణ్ణిచూసి ఆనందంలో పంకజం పురిటి గదివిడిచి వచ్చేదే కాదు. పిల్లవాడుపుట్టిన అయిదోరోజున సుశీలకి జ్వరం వచ్చింది. ఎన్నిమందులు ఇచ్చినా జ్వరం తగ్గుముఖానికి రానేలేదు. కమలమ్మ వెయ్యిదేవుళ్లకి మొక్కింది. విశ్వనాథంగారు డాక్టర్లకోసరం కాలు కాలిన పిల్లిలా తిరిగారు. రమణరావు ఆ దుర్వార్త చెప్పడానికే వీల్లేదు. పంకజం సుశీల పక్కన దగలకండా పిచ్చిదానిలా కూచుంది. ఎవరు ఎన్నిచేసిగా, ఎంతైవైద్యసహాయం చేసినా సుశీల పసివాణ్ణి వదిలి వెళ్లిపోయింది. రమణరావు పిచ్చిపిచ్చిలా ఇల్లు వదిలి వెళ్లి పోయాడు. ఉన్న దినులంతా దిగమింగి ఏడుస్తూన్న పిల్లవాణ్ణి ఒళ్లోకి తీసుకుంది కమలమ్మ. ఎప్పుడూ నవ్వుతూ గంతులు వేస్తూ ఉండేపంకజం నవ్వురాలిపోయి మూగదయింది. ఆసంవత్సరం పరీక్షకూడా తప్పింది. తండ్రి ఎంతచెప్పినా కాలేజీకి మళ్లీ వెళ్లనంది. వెళ్లలేదు!

పిల్లవాడికి ఆరోనెల, పసివాడు ఉయ్యాలలో అంటూ కేరింతలుకొడుతూ అందరినీ సంతోషంలోముంచి సుశీలని మరిపించాడు. ఉన్నట్టుండి ఓరోజున రమణరావు వచ్చాడు. అంతా తెల్లపోయారు. పంకజం పక్కకి తిరిగి బావురుమంది. పసివాణ్ణిచూసి పంతోషంతో చేతులు చాసాడు. పిల్లవాణ్ణి బావకి అందించింది పంకజం.

"పంకజం: చూడు. అంతా సుశీ. ఆ నొక్కుల నొక్కులజుట్టూ నవ్వితే బుగ్గల మీద సొట్టలూ చూడు. "నాతండ్రినా బంగారు తండ్రీ" అంటూ పిల్లవాడిని హృదయానికి హత్తుకుని ముద్దుపేర్లతో ముంచెత్తి మేడపైకి ఎత్తుకు వెళ్లాడు.

పిల్లవాడిచూసే ఆనందంలో అంతా దుఃఖాన్నీ మరిచిపోయిన రమణరావుకి, తండ్రి దగ్గిరనించి పిడుగులాంటి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం మామగారిచేతి కిచ్చాడు ఆలోచిస్తూ.

"అవును. వెల్రిందట నాకూ వ్రాశారు. ఒకసారి వెళ్లివస్తే మంచిదేమో...

"నాకిష్టం లేదండీ!

"మామీద ఆపోపడకండా వెళ్లిరా నాయనా."

ఏమీఒబాబు చెప్పకండా, తోటలోకి వెళ్లి పిల్లవాణ్ణి ఆడిస్తూన్న పంకజం పక్కగా నిట్టూరుస్తూ నిలుచున్నాడు.

"ఏమిటి బావా! అలా ఉన్నావు;

"మావాళ్లు రమ్మంటున్నారు"

వెళ్లిరా! వాణ్ణిమాత్రం ఇవ్వకు సుమా"

అంది కన్నీళ్లతో పంకజం. పసివాడు నవ్వుతూ తండ్రిమీదికి వాలాడు, ఎత్తుకోమని.

"చిట్టితండ్రీ నా దగ్గిరనించి వెళ్లిపోతావా" అంటూ పిల్లవాణ్ణి ఛుబంమీద వేసుకుని ఎనక్కి తిరిగింది.

"పంకజం: పంకజం - చిట్టితండ్రికోసరమైనా నన్ను వెళ్లామంటావా? అన్నాడు రమణరావు.

"అదేమిటిబావా" అని తెల్లబోయింది. గోపలి వచ్చాపోయింది పంకజం. ఆ రాత్రంతా పంకజం ఏమీతోచుటలేదు.

మర్నాడు కోర్టుకివెళుతున్న తండ్రి దగ్గిరకి వెళ్లింది. నాన్నగారూ! చిట్టితండ్రి కోసరం బావని వెళ్లి చేసుకుంటాను... మీకూ...యిష్టమయితే - అంది!

నాలుగేండ్ల యుద్ధానంతరం:

భారతదేశ వ్యవసాయం

(ఇండియన్ ఫైనాన్సునుంచి)

ఇండియా వ్యవసాయానికి యుద్ధపు తాకిడిచేత ఒక్కచిమయం- అంటే పోనుపోను పరిస్థితులు ఎట్లాపరిణమించేదీ ముందుగానే అవగాహన చేసుకోగల యోగ్యత మనకు జొస్తుగా లేనట్లు విస్పష్టమైంది; వాటికన్నింటికీ ప్రతీకారాలు చేసుకోవడం అదివేరేమాట. యుద్ధపరిస్థితులు పరుగువెడుతూబోయి అంతర్జాతీయ వ్యాపారాన్ని నవరంధ్రాలూ మూసివేయడంచేత, వెనుకటి యుద్ధంలో అనుభవం వుండిగదా ఇప్పుడూ అదేప్రకారం జరుగవచ్చునని మనస్సును హాయిగా సరిపెట్టుకొని కూర్చుండడం మహాపద్రవకరంగా పరిణమించింది. ప్రేక్షకపతనంతో యుద్ధపు ఆరంభదశ ఆఖరు. ఈ మొట్టమొదటిదశలో ఇండియా పనుముసులకు మంచి ఆశాపూర్ణమైన గిరాకీవుంటూ వచ్చింది. అనంతరం బ్రిటిషువారు నిషేధిస్తూ వచ్చిన దేశాలసంఖ్య పెరుగుతూపోవడమూ, వ్యాపారనౌకల సంఖ్యాదిగజారిపోవడమూ ఈ రెండుకారణాలచేత ఎగుమతులు పండుకొన్నాయి. మొదటి దశలో ఉత్పత్తిదారులు బాగా లాభాలు దీయవచ్చుననే అభిలాషతో ఉత్పత్తులను పెంపొందించారు. కాని ఎగుమతులు ఎప్పుడు పడిపోవడం ఆరంభమైందో అప్పుడు తమ ఉత్పత్తులను సైతమూ దానికి సరిపోయేలాగు తగ్గించుకోనూలేదు, అమ్ముతగ్గించుకోడానికి వారు ఇష్టపడనూలేదు. ఖండాంతరాల మార్కెట్లు అకస్మాత్తుగా అంతర్ధానం గావడంతోటే వేరుశనగ ఉత్పత్తి దారులు ఇండియాలోని నూలువస్త్రపరిశ్రమల కంపెనీలకేసి ఆశాపూర్ణదృష్టులతో చూడసాగారు, విదేశపుమార్కెట్లు పోయినందున అనస్థాన్ని ఏమైనా సరిచేయగలుగుతాయని. యుద్ధంమూలంగా ఏర్పడిన విశిష్టపరిస్థితులనూ, వాటివల్ల వ్యవసాయంలో గలుగుతూ వచ్చిన పరివర్తనలనూ బాగా పరిశీలించి చూచేయెడల ఈవుత్పత్తి వస్తువుల-అందులోనూ ముఖ్యపదార్థాల పంపిణ్లు సమానవిభాగాల్లో విభక్తములు కాలేదని విదితమవుతుంది. నారవిషయంలో చూడండి. బ్రిటిష్ ప్రభుత్వంవారూ, మిత్రదేశాలవారూ హామీ ఇచ్చినారను తెప్పించుకొన్నందుచేత ఆవ్యాపారం ఇంచుమించుగా యథాపూర్వం నిలబడివుంది. విదేశపు మార్కెట్లుపోయినందున ప్రత్తికి సూదా అంతమరీ దెబ్బతగులలేదు. స్వదేశంలోనే పరిశ్రమలను అభివృద్ధిపరచి దానిని కడ్డ వినియోగపుచ్చేలాగు చేసినందువల్ల, వేరుశనగమీదికే పచ్చిపడింది ముప్పు, దాని కెక్కడనూ గింజలమండి నూనెదీసే పరిశ్రమల ఏర్పాట్లు ఏమీలేకపోవటం చేత ప్రభుత్వంవారి ద్వారా, వ్యాపారనౌకలు లోపించడం సమస్తవిధములైన ఎగుమతులకూ సమానంగానే ప్రతిబంధక మేర్పడింది. ఈనౌకా బాధాకంతపాశం క్రమక్రమంగా దినాలుగడచిన కొలదీ మరింత బిగుసుకొనిపోయింది. ఇటువంటి మహోపద్రవాలేమైనా సంభవించిన కాలంలో వాటితాకిడిని సహించటానికి స్వదేశీయనౌకా జాతీయసేనవంటి అవశ్యకగా వుండితీరాలనే విషయం విదితమైంది. పూర్తిగా గాకపోయినా కొంతవరకయినా నష్టపరిహారం దొరుకుతూ వచ్చింది, ప్రాచ్య సంఘసమావేశంలోని తీర్మానాలవల్ల. అందులో ఇండియానుకూడా చేర్చుకోవలెనని నిష్కర్షగా తీర్మానింపబడినది.

యుద్ధపుతాకిడిచేత వ్యవసాయార్థిక విషయాల్లో రెండవ ప్రాణాంతకమైన దశ జపాను యుద్ధంలో దూకిన సమయంలో వచ్చింది. జపానుతో యుద్ధారంభమైందో లేదో వెంటనే 15 లక్షల ప్రత్తిబేళ్ల రవాణాకిక్కడ ఆగిపోయింది. బర్మాచేతిలోనుండి జారిపోగానే 14 లక్షల టన్నుల బియ్యపు దిగుమతులు నిలనిపోయినవి. ఈ ప్రకారం సస్యయిలేమో తగ్గిపోవడం, దనదిన ప్రవర్ధమానమవుతూ వున్న మిలిటరీ దళాల సంరక్షణభారం మీద పడటం, ఇవన్నీ ఏకమైనందున ఆందోళనమెక్కువై ఆహారపదార్థాల ధరలు మిన్నంటిపోవడం, జీవితపు వ్యయప్రమాణం అధికం కావడం, ఆర్థికబాధల చిత్రమణం, అప్పటికే సకాలంలో కరువు అలవెన్సులు లేకపోవడం, పీటన్నింటికన్నా దేశం కదలిపోయింది. యుద్ధపు వత్తిడిచేత ముఖ్యాహారపదార్థాలమీద పడ్డ కరువు తక్కిన చిల్లర కాయధాన్యాలు మున్నగు వాటిమీద బడినవి. ఈ కాయధాన్యాలు దేశమంతటా కూడా ఉత్పత్తి అవుతూ వుండేవి. ఈ ప్రకారం ఇండియా వ్యవసాయోత్పత్తిపదార్థా లన్నీ ఒకే సత్తిలోకి వచ్చాయి. ఆహారపదార్థాలసమస్య ప్రాధాన్యాలలోకి వచ్చింది. దేశం కొండమీదినుంచి తలక్రిందుగా ఉపద్రవమనే సుంటలోకి దొర్లసాగింది. ధరల కంట్రోలు లేవ్వరచి అర్థాంగీకారంతో చేయగడగిన క్షామ పరిహరణ కార్యాలూ, స్వదేశంలో లక్షలకొలది అన్నంలేక ప్రాణాలు విడవ్వుతూవుంటే మధ్యప్రాచ్య దేశాలకూ, రష్యాకూ, ఆహారపదార్థాలను ఎగుమతి చేయడమూ, చవాణా సౌకర్యాలుపోయి ప్రతిబంధకా లేర్పడడమూ, ఉత్పత్తిని పెంపొందింపచేయడానికి గవర్నమెంటుకూ బర ఉపయోగపూర్వకమైన నీతి ఏమీ లేకపోవడమూ, ఇవన్నీ పరిపూర్ణమైన దుర్వ్యాప్తమైన క్షామమును తెచ్చిపెట్టినవి. అధికోత్పత్తికి గావించిన ప్రయత్నాలు సకాలంలో మన వ్యవసాయపరిస్థితులను చక్కబరచలేకపోయినవి. ఆహారపదార్థాల కొరతచేతా, కేంద్ర ప్రభుత్వానికి ప్రాంతీయ ప్రభుత్వములకూ సహకారం లేకపోవడంచేతా బెంగాలు, బీహారు, మలబారు, రాయలసీమ, రాజపుటానా మున్నగు దేశాల్లోనూ, మరికొన్ని ప్రాంతాల్లోనూ, మనుష్యులమీద తంగా ప్రాణాలు గోల్పోయినారు. 1942-వ సంవత్సరం ఆగస్టునెల మొదలుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి ఆహారపదార్థాల ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేయడుతున్నాయి. ఇదివరకుంటె ఇప్పుడు ఆహారపదార్థాల పంటలు 8 లక్షల ఎక్కువ ఎకరాల్లో చేయబడుతూ ఉన్నందువల్ల రాబోయే కాలంలో అంతే అలఘకారబంధురంగానూ, నిరాశాజనకంగానూ వుండదని గవర్నమెంటువారు అంటున్నారు.

యుద్ధ మారంభమైనప్పుడు ఆహారపదార్థాల పంటలను లెక్కగొనకుండా ఇతర వ్యాపారికపదార్థాలపంటలు ఎక్కువ పరిమాణంలో చేయబడినవి. 1939-40లో కంటే, 1940-41 లో వేరుశనగ, ఆముదాలు, నార, చెరకూ, నువ్వులూ, ప్రత్తీ, గర్నపాలూ, ఆవాలూ, ఇవన్నీ అధికంగా సాగయినవి. యుద్ధపు మొదటి రోజుల్లో బియ్యంకంటే ఎక్కువగా నార ఉత్పత్తి అయింది. కాని జపానుతో యుద్ధమారంభము కాగానే స్థితిగతులు విపరీతమైనవి. అనాహార పదార్థాల కంటే ఆహారపదార్థాల ఉత్పత్తి ఎక్కువైంది, (ఇదివరకు మొదట్లో వ్రాసినలాగు) వ్యవసాయ విషయంలో సాధారణంగా కలిగే మాంద్య లక్షణాన్ని అనుసరించి ఈ నూతన విధానంవల్ల కలిగే ఫలితాలు ఇప్పుడిప్పుడే గోచర మవుతున్నాయి.

వ్యవసాయపు ఖర్చులూ-ఆదాయమూ

ఎమెరీగారూ, మరికొందరు స్వార్థపరాయణులూ, ఇండియను రైతులు గడచిన నాలుగేండ్లలో అపరిమితమైన లాభాలు తీశారని అంటూవుంటారు. ఇట్లనడంలో వారికి విసుగూ విరామ మన్నమాట లేదు. కాబట్టి వారన్నట్లు ఇండియా వ్యవసాయదారులు నిజంగా లాభాలు దీశారా లేదా యని విచారించి చూడడం సమంజసం గానుపోదు.

ఇండియాలో వ్యవసాయ పదార్థాల ధరలు యుద్ధారంభమునందు లాభదాయకములు గానంతి హీనస్థితిలోనుండినందున రైతులు లాభాలు దీశారనడానికి అవకాశమే లేదు. ఆహారపదార్థాల పంటలు మహాఅపాయ కరమైన స్థితిలో అడుగున బడిపోయి వుంటే, వ్యవసాయకార్యాలకు అవసరమైన ముడిదినుసులు విదేశపు మార్కెట్ల దగ్గిరా క్షీణస్థితిలమీద ఆధారపడి వుండేవి. స్వదేశంలోపల గల అవసరాన్ని బట్టి ఇండిగూకు పహారి పదార్థములను అధికప్రమాణంలో దిగుమతి చేసుకోవలసి వచ్చింది. వ్యవసాయాన్నే అభివృద్ధి చేసుకోడానికి మార్గమేదియు గన్పించలేదు (పైన జేర్కొన్న కారణాలవల్ల). ఎరువులూ, రసాయనాలూ ఎక్కువగా కావాలి వ్యవసాయాభివృద్ధికి. అని విదేశాలనుంచి రావలసినవే. అది అట్లాఉండగా ఇండియా గవర్నమెంటువారికి రైతులకు సహాయకారి గావుండే ఒక వ్యవసాయనీతి అంటూ ఏమీలేదు. వ్యవసాయపుస్థితులను తగ్గించగలిగే పరిశ్రమ విషయమైన నీతీ లేదు. ఆర్థికమైన నీతియమాలూ, అమితమైన మాంద్యమూ భూమి ఖామందులవర్గానికి విస్తులేక సహాయమొనరించేవి కావు. వ్యవసాయపదార్థాల ధరలు ఎటు మొగ్గుతున్నదీ పరీక్షించినట్లయితే వాటిలో వ్యాపారికపదార్థాలుమాత్రము కొంత మభివృద్ధిపొందుతూ వున్నట్లు తెలుస్తుంది మొదటి నాలుగు నెలల కాలములోనూ. కాని వెంటనే నిరుత్సాహం ఆరంభమైంది అనుకొన్నంత లాభాలు రాక పోవడంచేత. మిలిటరీపరిస్థితులు త్వరితగతి సంతో పెరిగిపోవుటచేత డబ్బురాగల పదార్థాలధరలు పడిపోయినవి. 1940 జనవరి మొదలుకొని మే 1941 వరకుగల కాలంలో దిగుమతులు పడిపోయినందున జీవితవ్యయ ప్రమాణం హెచ్చిపోయింది.

మన పరిశ్రమలన్నింటినీ యుద్ధకార్యాలకు వినియోగించుకోవడంచేత అదేకాలంలో వ్యవసాయపదార్థాలు (పలు 145 పాయింట్లనుంచి 106 పాయింట్లకు దిగిపోయినవి 1940 ఆగస్టులో. ఉదాహరణానికి 1939 డిసెంబరులో 254 పాయింట్లు ఉన్న వారి 1940 నవంబరులో 86 పాయింట్లకు దిగింది. 1941 ఏప్రిలులో అనాహారపదార్థాలపంటల ధరలు ఆకర్షణీయంగా లేవు. కాని మే నెల వాటితంతర్వాత వాటిలో కొంత అభివృద్ధి గన్పించింది. గవర్నమెంటువారు ఆహారపదార్థాల విషయంలో అవలంబించిన కఠినమైన కంట్రోలు పద్ధతివల్లా (ఎరువుల అభావం, పశువులధరలు పెరగడం, వ్యవసాయపు పరికరాలు కొరతపడడం, గ్రామాల్లో గవాణాసౌకర్యాలు బాగుగా లేకపోవడం) చిటికే వ్యవసాయపు ఖర్చులు ఎక్కువ కావడంవల్లా, యుద్ధపుఖర్చుల్లో ఇంకా మరికొన్ని ఖండక్లపగాను గ్రామాలమీది కెత్తిరావడంవల్లా, పన్నులహెచ్చింపువల్లా, ఇంకా మరి యెన్నో కారణాలవల్ల వ్యవసాయం క్షీణించిపోయింది. భూములధరలు పెరిగిపోయి (వాటి నమ్ముకొంటే) ఒక విధంగా చేతుల్లో డబ్బువచ్చి పడుతూవుండటంచేత పొలాలుకలవాళ్లకు మొగాలు రవంత లేటబడడం వాస్తవమే. కాని మన రైతులలో అధిక సంఖ్యాకులు భూములుగలవారుకాక అమరకంచేసుకొని జీవించేవాళ్లు. ఆర్థికాదాయములుకలిగి భూములున్నవాళ్లు చాలా తక్కువమందే యని జ్ఞాపకముంచుకోవాలి. భూములులేని వ్యవసాయదారులు బాగా దెబ్బతిన్నట్లు యెమేమే వల్లడిచెస్తూంది. భూములధర లమితంగా పెరిగిపోయిన సమయంలో స్వల్పభూములుగల రైతులుకొందరు జీవితప్రమాణం లమితంగా పెరిగిపోయి సంధున తాకుకోలేక వారికి మిగిలివున్న కొలదిపాటి భూములనుసైతము అమ్ముకొనవలసినవారైనారు. స్వల్పమాత్రపు భూములు కలవారికి వ్యవసాయపు ఖర్చులన్నీపోగా పంటలో మిగిలేదే చాలా తక్కువ. కాని వారికి అవసరంకలిగే ఇతరపదార్థాలను ఎక్కువ ధరలిచ్చి కొనవలసి వస్తుండేది. వెండిబంగారాలను కూడబెట్టుకోవాలంటే అందులకు గావలసిన సాధనమార్గాలే నశించాయి, పరిష్కారంగా. కొంచెమోగొప్పో ధాన్యం మిగిలివున్నరైతులు దాని నమ్ముకొని అదివరకు పోగ్గున్న అప్పులనుతీర్చుకొన్నారు. సహకారసంఘాల రిపోర్టుల ద్వారానూ, భూమితనఖాబ్యాంకుల లెక్కలద్వారానూ అనేకప్రాంతాల్లో వ్యవసాయానికి వాటిల్లిన అవస్థలు స్పష్టంగావిదితమైంది. వాస్తవానికి వ్యవసాయదారుడు యుద్ధకాలపు లాభాలద్వారా కృషికార్యాల్లో శాశ్వతాభివృద్ధిని చేసుకోలేకపోయినాడు. అందుకు భిన్నంగా పదార్థాలవెలలు పెచ్చుమీరిపోవడంచేత పట్నాల్లోనూ నగరాల్లోను జీవితవ్యయప్రమాణం పెరిగిపోగా కరువు అలవెన్సులు అవసరమైనాయి. వాటిని పూడ్చడానికి అధిక కరెన్సీచెలామణి యంత్రము అవతారమెత్తింది. పెచ్చుమీరిన నగరల పరిణామఫలితమే అధికచలామణి: 1940-41 మొదలుకొనీ ఇదేఘక్కిగా గనబడుతున్నది.

వ్యాపారస్థులకు మంచి తరుణము

రసాయనములు, రంగులు, సుగంధ ద్రవ్యములు | ఎసెన్షియల్ ఆయిల్సు, ఎరువులు, గంధకము | ఔషధాలు, వగైరా, వగైరా.

కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదించ గోరెదము.

R. S. KOTHARY & CO., 7, Karbala Mohammad St., Calcutta.
Telegraphic address "Overmatch" Phone - B. B. 5 6 2:

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు

రిజిస్టర్డు

నెం. 61228 రు — నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 2-8-0 — లేసరిసైజు కమలం 1-కి రు. 1-12-0

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 2-4 — రాయల్ స్టార్ వజ్రములు — లేసరిసైజు కమలం 1-కి రు. 1-2

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు పట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు, షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

మీ టైర్లు దీర్ఘకాలం మనేటట్లు చేయటానికి-



అనవసరంగా వేగంగా నడపకండి

అందువల్ల పెట్రోలువాడుక యెక్కువ కావడమేకాక టైర్ల అరుగుదలకూడా యెక్కువౌతుంది. గంటకి 65 మైళ్లు నడిచేటప్పుడు గంటకి 45 మైళ్లు నడిచే టప్పటికంటె టైర్లు త్వరలో రెట్టింపుగా అరిగిపోవును. No. 6

MICHELIN

దిగుమతి చేయబడిన మేలు రకము టైరు

మిచెలిన్ రబ్బరు

MICHELIN TYRE (INDIA) LTD.,
Distributors for South India :—
Messrs. PARRY & Co., Ltd. MADRAS.

ది ఖటావ్ మెకన్జి స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ. లిమిటెడ్. బొంబాయి